# పోరి

పిల్లలూ - మీరు ఎప్పుడయినా హైదరాబాదులో కాని, తెలంగాణలో కాని"పోరి" అనే మాట విన్నారా ? ఈ పోరి శబ్దానికి ఆధునిక అర్ధం "ఆకతాయి చేష్టలు చేసే ఆడపిల్లలు" అని. కానీ ఈ "పోరి" అనే పదం పూర్వ కాలంలో చాళుక్య వంశపు మహారాణుల పేర్ల చివర గౌరవ సూచకంగా వాడిన పదం అని మీకు తెలుసా ?

రామేశ్వరంలోని స్తంభ శాసనం వ్రాయించిన చోళరాజు "పుణ్యకుమారుడు" అనే రాజు భార్య పేరు "వసంత పోరి". ఈమె తన భర్త బిరుదులని సూచిస్తూ శాసనాలు వేయించింది అట.

ఈ "పోరి" అనే మాట చాళుక్య రాజ కుమార్తెలు, మహారాణులలో తప్ప ఇంకెక్కడా కనపడదు అని చరిత్రకారులు చెపుతున్నారు.బాదామీ చాళుక్య రాజు అయిన రెండో పులకేశి కుమారుడు చంద్రాదిత్యుడి భార్య పేరు "విజయ మహాదేవి పోరి".

అలాగే తూర్పు చాళుక్య రాజు అయిన మంగి మహారాజు కుమార్తె పేరు "పృథివి పోరి". అలాగే ఇంకా చాలా మంది చాళుక్య రాజుల కుమార్తెల పేర్లు ఈ పోరి అనే శబ్దంతో ఉండేవి అని చరిత్ర చెపుతోంది.

అదర్రా పిల్లలూ మరి ఈ "పోరి" అనే మాట పూర్వ కాలంలో గౌరవానికి సూచకంగా ఉంటే, ఈ ఆధునిక కాలంలో అల్లరి చేష్టలు చేసే పిల్లలకు అన్వయించటం జరిగింది అన్న మాట.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కాబట్టి, ఆడపిల్లలూ - మిమ్మల్ని పోరి అని ఎవరన్నా పిలిస్తే అది గౌరవ సూచకంగా భావించండి కాని, అతిగా అల్లరి చేసి పేరు పాడు చేసుకోకండి.

Keywords: telangANa lO pillala pErlu, pOri, chALukya rAjulu, chALukya mahA rANulu, maharani, rAmESwaram, puNyakumAruDu, vasanta pOri, pulakESi kumAruDu , chandrAdityuDu, vijaya mahAdEvi pOri, toorpu chaaLukya raajulu, mangi mahArAju, kumArte pEru pRthivi pOri



PDF created with pdfFactory trial version www.pdffactory.com